జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 22, జనవరి 2025 పేజీలు 11



## గ్రామ సభలపై డిప్యూటీ సీఎం, మంత్రులు, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

– పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లాలో మొదటి రోజు గ్రామ పంచాయతీలలో 68 గ్రామ సభలు, మున్సిపల్ వార్డులలో 19 వార్డు సభలు మొత్తం 87 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు కోసం 7615 , ఇందిరమ్మ ఇండ్ల కోసం 4921, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 1909 దరఖాస్తులు అందించారని, ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.



3లో..

# నెమల్ల గుట్టలో కొలువైన సమ్మక్క – సరలమ్మలు

కోరిన కోరికలు తీరుస్తూ పూజలు అందుకుంటున్న తల్లులు
బుధ, ఆదివారాల్లో తరలివస్తున్న భక్తులు
ఆలయంనిర్మించి పూజలు చేస్తున్నపూజారి నరేష్
భక్తులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని వేడుకొలు

2లో..



మంగపేట, జనవరి 21(ప్రజా జ్యోతి ):ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి జబ్బోనిగూడెం శివారులో గల నెమల్ల గుట్టలో శ్రీ సమ్మక్క సరలమ్మ దేవతలు కొలువై పూజలు అందుకుంటూ భక్తుల కోరికలు తీరుస్తూ విరాజిల్లు తున్నారు.

## కంపచెట్లల్లో ప్రయాణ ప్రాంగణం కనుమరుగు

– నాడు కళకళ.. నేడు వెలవెల – చీకటి కార్యకలాపాలకు నెలవు

డోర్నకల్ జనవరి (ప్రజాజ్యోతి): ప్రయాణ ప్రాంగణం నామ్ కే వాస్తే గా మిగిలిందని చెప్పక తప్పదు.కొన్నేళ్లపాటు ప్రయాణికులకు సేవలందించిన డోర్నకల్ బస్టాండ్ నాడు బస్సులు రాక కలతప్పింది.ఊరుకు విసిరేసినట్లుగా ఉండడం ప్రయాణికులు రాకపోవడం వేరేసి కనుమరుగవుతుంది.పశువుల మేత స్థలంగా మారింది.కంప చెట్లు మొలిచి కనబడుటలేదు.ఇదే అదునుగా సాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది.కరోనా అనంతరం అధికారుల చొరవతో బస్టాండుకు బస్సుల రాకతో పూర్వ వైభవం సంతరించుకుందని అందరూ అనుకున్నారు.ఆ ఆనందం కొద్దిరోజులే మిగిలింది.అభివృద్ధి అంతా ప్రధాన వీధుల్లో ఉండడం వలన బస్టాండ్ లోపలికి బస్సులు రావడం లేదు.కంపచెట్లు తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



# పోలీస్ కబడ్డీ క్రీడలలో విజయదుందుభి మోగించిన ఏ.ఆర్(ఆర్ముడు రిజర్వు)..!





## –ప్రథమ బహుమతి పొందిన విజేతలకు బహుమతులు అందజేసిన వరంగల్ సీపీ

**వరంగల్,(ప్రజాజ్యోతి):**
వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కబడ్డీ క్రీడలలో విజయదుందుభి మొగించి ప్రథమ బహుమతి పొందిన ఏ.ఆర్(ఆర్ముడు రిజర్వు) టిమ్ కు వరంగల్ సీపీ అంబర్ కిషోర్ జా బహుమతులను అందచేశారు.ఏఆర్ టీం కెప్టెన్,వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ,వర్దన్నపేట జోన్ జనరల్ సెక్రటరీ,వర్దన్నపేట మండల అధ్యక్షులు నాగేల్లి రవీందర్ ని పలువురు పోలీస్ ఆఫీసర్స్ అభినందించారు.ఈ సందర్భంగా నాగేల్లి రవీందర్ మాట్లాడుతూ..మా టిమ్ ను అభినందించిన పోలీస్ ఆఫీసర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.కబడ్డీ టీంలోని సభ్యులందరు కలిసికట్టుగా ఆడడం వల్లనే ఈ గెలుపు సాధ్యమైంది అన్నారు.అదేవిధంగా మాకు కబడ్డీ కిట్స్ ను స్పాన్సడ్ చేసిన వెంకటేశ్వర మల్టిస్పెషలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ వంగాల రాజానరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చు





**– రామానుజాపూర్ లో ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామసభ**
**– గ్రామసభను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు సూచించారు.మంగళవారం ములుగు జిల్లావెంకటాపూర్ మండలం రామానుజాపూర్ లో నిర్వహించిన గ్రామ సభను అదనపు కలెక్టర్ సంపత్ రావు ఆకస్మికంగా సందర్శించారు.అంతకు ముందు రామానుజాపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ సెర్ప్ ఏపిఎం అలవాల రవి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోస,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకాల అమలుపై గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోస,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అనే నాలుగు పథకాలకు అర్హులైన జాబితాలను సంబంధిత అధికారులు చదివి గ్రామసభలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలు అదేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో 188 మంది అర్హత కలిగినట్లు జాబితాలో ఉంది.కాగా గ్రామసభలో మరో 45 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులకు 44 కుటుంబాలు ఎంపికైనట్లు,పాత రేషన్ కార్డులలో కుటుంబంలోని సభ్యులను చేర్చాలని 97 దరఖాస్తులు రాగా అర్హత పొందినట్లు తెలిపారు.కాగా రేషన్ కార్డుల కోసం 37 నూతన దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. రైతు భరోస క్రింద గతంలో మాదిరి కాకుండా సాగులో ఉన్న రైతులందరికీ రైతు భరోస అందుతుందని, కొత్తగా మరో 8 మంది రైతు భరోస కోసం దరఖాస్తు చేసినట్లు ఏఈఓ సునీల్ కుమార్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోస కోసం 6 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సెర్ప్ ఏపిఎం అలవాల రవి,గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, ఎస్సై జక్కుల సతీష్,ఏఈఓ సునీల్ కుమార్,ఈజిఎస్ ఈసి సురేష్,పంచాయతీ కార్యదర్శి తడుక శ్రీనివాస్, రెవెన్యూ శాఖ నుండి సునీత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి):** ప్రస్తుత చలికాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. మంగళవారం నగరంలోని వరంగల్ నగరంలోని గిరి ప్రసాద్ నగర్ బస్తీ దవాఖానా, రంగశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వర్ధన్నపేటలోని ఏరియా హాస్పిటల్ లలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్, చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్, దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే ఆరోగ్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు. మహిళా ఆరోగ్య క్లినిక్ లు, ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి మరియు సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి హాస్పిటల్లో సిబ్బంది విధుల గురించి చర్చించి తగిన సేవలు సమయానుకూలంగా అందించాలని కోరినారు. డాక్టర్ రామ్మూర్తి సూపర్డెంట్ వర్ధన్నపేట, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.





### నెమల్ల గుట్టలో కొలువైన

# సమ్మక్క – సరలమ్మలు

మొదటి పేజీ తరువాయి

అదే గ్రామానికి చెందిన కుంట్ల ముత్తయ్య వెంకటమ్మల ఆఖరి కుమారుడు నరేష్ కి చిన్ననాటి నుంచే తల్లులు కలలోకి రావడంతో పాటు ఒంటిపై పూనకంగా వస్తూ ఫలానా ప్రదేశంలో కొలువై ఉన్నాము వెలికి తీసి శుద్ధి చేయాలని పలకడంతో పూజారి నరేష్ స్వామితో పాటు సమీప ప్రజలు ఆ ప్రాంతాన్ని సందర్శించి పచ్చని పందిరిని నిర్మించి పసుపు, కుంకుమ, బంగారం (బెల్లం)తో ప్రత్యేక పూజలు నిర్వహించి నాటి నుంచి నేటి వరకు ప్రతి బుధవారం ఆదివారాలలో తల్లుల గద్దెలను జలకంతో శుద్ధిచేసి ముగ్గులతో అలంకరించి పూజలు నిర్వహించడం గత పది సంవత్సరాలుగా జరుగుతుందని పూజారి నరేష్ తెలిపారు.కొంతకాలంగా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని కోరిన కోర్కెలు నెరవేరడంతో సమస్యలతో బాధపడుతున్న వారి బంధువులు సైతం వచ్చి తల్లులను దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటు న్నారని పూజారి నరేష్ తెలిపాడు. తాను వ్యవసాయ కూలీ పనులు చేయగా వచ్చిన డబ్బుతో తల్లులకు గద్దెలు,గుడి నిర్మించడంతో పాటు జాతరలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు భక్తులు కొందరు తల్లులతో పాటు పగిడిద్దరాజు నాగదేవతలకు ఉభయ ఆలయాలు నిర్మించే ందుకు ముందుకు వచ్చారన్నారు. భక్తుల సౌకర్యార్థం బోర్ నర్సాపురం ప్రధాన రహదారి నుంచి జబ్బోనిగూడెం వరకు రోడ్డు ఉన్న అక్కడి నుంచి నెమల్ల గుట్టకు సుమారు మూడు కిలోమీటర్ లు రోడ్డు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్కకి వినతిపత్రం అందించానని సమ్మక్క సారక్క తల్లులు అంటే సీతక్కకి అమితమైన ప్రేమ ఉన్నందున ఈ ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నెల11 నుంచి 14 వరకు మహా జాతర నిర్వ హించనున్నట్లు పూజారి నరేష్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చితల్లుల దివ్యఆశీస్సులు పొందాలన్నారు.



**రోడ్లు వేసి షెడ్డు నిర్మించాలి**
**నెమళ్ళ గుట్ట ప్రధాన పూజారి కుంట్ల నరేష్**

నెమళ్ళ గుట్టకు రావాలంటే బోర్ నర్సాపూర్ నుండి జబ్బోని గూడెం మీదుగా సుమారు ఆరు కిలోమీటర్లు ప్రయాణించాలి.ఇందులో కనీసం మూడు కిలోమీటర్లు గుంతలు పెద్ద పెద్ద గోతులతో ప్రయాణానికి ఏమాత్రం అనువుగా లేదు.దీనితో భక్తులు కాలినడకనే వెళ్ళవలసి వస్తుంది.వచ్చిన యత్రికులు సేద తిరడానికి షెడ్లు కూడ లేకపోవటంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారు.ఈ విషయంలో సంబంధిత అధికారులు, మంత్రి సీతక్క చొరవ తీసుకోని వీర వనితల జాతర జరుగుతున్న సమయంలో తగు ఏర్పాట్లు చేయాలని నరేష్ కోరారు.



# గ్రామ సభలపై డిప్యూటీ సీఎం, మంత్రులు, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్





మొదటి పేజీ తరువాయి

ఇది నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని సభలలో ప్రజలకు తెలపడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకై నిర్వహించిన గ్రామ సభలపై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణా రావు, సీతక్క, చీఫ్ సెక్రటరీ ఏ. శాంతి కుమారి లు హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. అంతకు ముందు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలు మొదటి రోజు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద లబ్ది కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా మాత్రమే గ్రామ సభలలో చదవాలని, ఈ జాబితాలు మంజూరు చేసిన, ఆమోదించిన లేదా తుది జాబితాలు కాదు అన్న విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, గ్రామ సభలలో ప్రజా పాలన సేవ కేంద్రాలలో సమర్పించిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొంటామని చెప్పాలన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలన దరఖాస్తులు, మీ సేవ ద్వారా వచ్చినవి, గ్రామ సభల్లో సమర్పించినవి, ప్రజా పాలన సేవా కేంద్రాలలో వచ్చిన అన్ని ధరఖాస్తులను క్రోడీకరించి పరిశీలించి అర్హుల జాబితా తయారు చేస్తామని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కొత్తగూడ జనవరి21 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పోగుళ్లపల్లి కాంగ్రెస్ గ్రామపార్టీఅధ్యక్షులు దృగల భద్రయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సినియర్ నాయకులు గాదుదుల సారయ్య, చిన్నాల మల్లేష్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,బ్లాక్ కమిటీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి కండువ కప్పి ఆహ్వానించారు వజ్జ సారయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బదుగు బలహీన వర్గాలకు రైతులకు,మహిళలకు, అనేక సంక్షేమ పథకాలు నిస్వార్థంగా నిరుపేద ప్రజలకు అందుతున్నాయి



అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటాం అని అన్నారు ఈ కార్యక్రమంలో... బానోతు రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , సోముల ప్రశాంత్ యాదవ్,బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య, మాజీ వైస్ ఎంపీపీ, కే దాసు ప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు, చొప్పరి కుమార్ ఈసం స్వామి రాంపూర్ మాజీ సర్పంచ్‌నునవత్ ఈర్య నాయక్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మోటార్ యూనియన్ అధ్యక్షునిగా దామోదర్

**తొర్రూరు, జనవరి 21 ( ప్రజా జ్యోతి )**

తొర్రూరు మోటార్ ఓనర్సు, డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష పదవికి మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి జిలుకర దామోదర్ ఎన్నికయ్యారు.మొత్తం 227 ఓట్లకు గాను 140 ఓట్లు దామోదర్ కు పోలయ్యాయి. ప్రత్యర్థి పై 47 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించాడు.దామోదర్ విజయంతో యూనియన్ సభ్యులు టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. నూతన యూనియన్ అధ్యక్షుడిని యూనియన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు జిలుకర దామోదర్ మాట్లాడుతూ స్థానికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో మోటారు వాహనాల డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. మోటార్ వాహనదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పావలా వడ్డీకే రుణాలు



ఇవ్వాలని, డ్రైవర్లకు ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోటారు ఓనర్సు, డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన ఓనర్సు, డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగని అవమానించిన వారిని అరస్ట్ చేయాలి

**ఏమార్పిస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ**

**మంగపేట, జనవరి 21(ప్రజా జ్యోతి ):** మంద కృష్ణ మాదిగని అవమానించిన వారిని అరస్ట్ చేయాలి అని ఏమార్పిస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మంగపేట ఎస్ఐ సూరికి పిటిషన్ అందజేశారు. ఈ సందర్బంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలని కోరుతూ మంగపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అయన తెలిపారు.ఎస్సీ వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ 30సంవత్సరాలుగా సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మందకృష్ణ మాదిగని కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏమార్పిస్ యంఎస్పి మంగపేట మండల నాయకులు మంగపేట పెద్ద మాదిగ,గుండేటి సత్యం మాదిగ,లంజపెల్లి రాజు మాదిగ,లంజపెల్లి రవీందర్ మాదిగ, లంజపెల్లి సమ్మయ్య, లంజపెల్లి తరుణ్ మాదిగ,లంజపెల్లి సిద్దు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న**



**గార్ల,జనవరి 21(ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించనున్న శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న సిపిఐ కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు రాంపురం సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో జంపాల వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జంపాల వెంకన్న మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి త్యాగాలకు చిరునామాగా మారిందన్నారు. స్వాతంత్ర అనంతరం భారతదేశంలో ఏర్పడిన ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజా ఉద్యమాలను నడిపిస్తూ ప్రజా పోరాటల్లో సిపిఐ పార్టీ ముందు వరుసలో ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలుగా వున్న పీడిత ప్రజల ఆశాజ్యోతిగా భారత కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. మొట్టమొదటి మహబూబాబాద్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ, సంస్మరణ సభను కూడా అదే రోజు మహబూబాబాద్ లో నిర్వహించనున్నామని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను కామ్రేడ్ తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ, సంస్మరణ సభను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాంపురం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సిరిమర్తి నాగరాజు, సిపిఐ నాయకులు దార్ల నాగేష్ సింగు రమేష్ ,చిరుమర్తి వెంకట నరసమ్మ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పి జిల్లా కన్వీనర్‌గా వడ్లకొండ ప్రసాద్ మాదిగ నియామకం

**మరిపెడ,జనవరి21(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ అధ్యక్షతన ఎంఎస్ పి,ఎంఆర్ పిఎస్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి ఎంఆర్ పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ లక్ష్య సాధనలో జాతి అస్థిత్వం,హక్కులు,ఆత్మగౌరవం అంతిమంగా రాజ్యాధికారం దిశగా జాతి కోసం వడ్లకొండ ప్రసాద్ మాదిగను మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్పి) మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ గా నియమించి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం వడ్లకొండ ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఎంఎస్పి జిల్లా కన్వీనర్ గా సహకారం అందించిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుంపెల్లి అనిల్ మాదిగ, జినక స్వామి మాదిగ,ఇరుగు రవి మాదిగ,ఐనాల వెంకన్న మాదిగ, పోలెపాక ప్రవీణ్ మాదిగ,కంచనపల్లి దయాకర్ మాదిగ,కందిపాటి భిక్షపతి, సోమారపు లింగన్న తదితరులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.



# దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

**– బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**– 22వ డివిజన్ లో వార్డు సభలో పాల్గొన్న కమిషనర్**
**– దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు**

**వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి):** దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 22వ డివిజన్ ఇన్నర్ వీల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వార్డు సభలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు. దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో, సర్కిల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులో భాగంగా స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న వారు, స్థలం లేకుండా ఇళ్ళు కావాలని దరఖాస్తు చేసుకున్న నిరుపేదల జాబితాలను వేరు




వేరుగా తయారు చేయడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఆయా పథకాలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రదర్శిస్తున్న జాబితాలో పేరు లేనివారు నిరుత్సాహ పడవలసిన పనిలేదని తెలిపారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం ఐతే పరిశీలించి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సహకరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాదీ బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ్, సోహైల్, వార్డ్ ఆఫీసర్ స్రవంతి, ఇందిరమ్మ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ తూర్పు 21 జనవరి ప్రజాజ్యోతి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర




పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంద లో ప్రజా పాలన గ్రామ సభ

**ఇందిరమ్మ ఇండ్ల స్కీం లబ్ధిదారుల నుండి ఎవరు డబ్బులు వసూలు చేసిన జైలుకు పంపిస్తా**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట జనవరి 21(ప్రజా జ్యోతి ):** రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభహౌకార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి వర్ధన్నపేట ఎమ్మార్వో విజేయ్ సాగర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లుహౌపాల్గొన్నారు. రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు జాబితా గ్రామ సభలో గ్రామహౌర్యదర్శి రామారావుహౌదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఎమ్మార్వో విజయసాగర్ మాట్లాడుతూ.... కొత్తవి రేషన్ కార్డులు 308. ఇందిరమ్మ స్కీం ఇల్లు కట్టుకోవడానికి అర్హత పొందిన లబ్ధిదారుల 902. ఆత్మీయ భరోసా 76. రైతు భరోసా కు ఈ విధంగా షరతులు ఉంటాయని అన్నారు. మెట్ట ఏడె ఎకరాల లోపు ఉండాలి. తరి మూడున్నర ఎకరాలు ఉండాలి. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రెండు లక్షల



రుణమాఫీకి ప్రభుత్వం కట్టబడి ఉంది . ఇందిరమ్మ ఇండ్ల పేరుతో బ్రోకర్స్ మీ దగ్గరికి వచ్చి ఇల్లు ఇప్పిస్తాము అని ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు చెప్పండి. వారిని జైలులో పెట్టిస్తా అనిహౌమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు సరిపోవని నేను మంత్రిహౌ అడిగాను ఇంకో 1000 ఇండ్లు పెంచి ఇస్తానని వారు హామీ ఇచ్చారు. ఎవరుహౌందోళన పడవద్దు. అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజి రెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తల్లపెల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## కిరాణా షాపులో అగ్ని ప్రమాదం

**60 వేల రూపాయల సామాను ధగ్ధం**
**ఆదుకోవాలని బాధితుల విన్నపం**



**ఐనవోలు జనవరి 21 (ప్రజా జ్యోతి ):** ఐనవోలు మల్లిఖార్జున స్వామి జాతర సందర్బంగా ఏర్పాటు చేసుకున్న ఓ కిరాణా షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఐనవోలు బ్రహ్మోత్సవాల దృష్ట్యా బతుకు దెరువు కోసం మరుపట్ల లత అజయ్ దంపతులు కిరాణా షాపు ఏర్పాటు చేసుకున్నారు. జాతరలో భక్తులకు విక్రయించేందుకు గానూ అప్పు చేసి కిరాణా సామాను, మరియు దేవుని సమర్పించే వస్తువులు కొనుగోలు చేసి అమ్ముకుంటున్న క్రమంలో షాపులో ఉన్న కట్టెల పొయ్యి మీద అన్నం వండుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న స్వామి వారి గజ్జెల లాగులు ఉన్నాయి. కాటన్ సంచి పై పడి సామాను మొత్తం పూర్తిగా కాలిపోయింది. అట్టి సామాను విలువ సుమారు 60 వేలు ఉంటుంది అని షాపు యజమానురాలు లత తెలియజేశారు.

## ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలి

**తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్**



**గార్ల,జనవరి 21(ప్రజా జ్యోతి ):** గార్ల మండలంలోని కొట్య నాయక్ తండ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో గార్ల మండల వ్యాప్తంగా ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి భూమిలేని నీరు పేద ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా డిపిఓ మరియు గార్ల ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు ఉండి భూమిలేని నిరుపేద ప్రతి కుటుంబానికి పని దినంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు గ్రామసభలలో 20 రోజుల పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని చెప్పడం నిజంగా పేద కుటుంబాలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మోసగించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎటువంటి కండిషన్ లేకుండా భూమిలేని జాబ్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రూనువాల్ వీరన్న, భూక్యా శ్రీను, గొనియ,రవి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణి

**మంగపేట, జనవరి 21(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదివే వంద మంది విద్యార్థినిలకు 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు విష్ణు కుమార్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సైకిళ్ళు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనాథ్ దాస్ ఐఏఎస్ రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్, ప్రస్తుత సలహాదారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వం ,100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు విష్ణు కుమార్ శర్మ,నలిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమారస్వామి, వరంగల్ రోటరీ క్లబ్ వరంగల్ సభ్యులు, మేనక ఎంఈఓ మంగపేట, చందా భద్రయ్య ప్రోగ్రాం సమన్వయకర్త, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ ,బాలాజీ ,సత్యనారాయణ, ఉపాధ్యాయులు మద్దెల నాగేశ్వరరావు,మాధురి దేవి,అనసూర్య, సునీత, వెంకటేశ్వర రెడ్డి, క్రాంతి, రాజు ,నాగమణి నాగమ్మ, నాగేందర్ ,నరేష్,జె. వెంకటేశ్వర్లు, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**– డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**ఆత్మకూరు, జనవరి 21, ప్రజాజ్యోతి:** ఈ నెల 25 న జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ ఆద్వర్యంలో నవంబర్ 26 2014 నుండి జనవరి 26, 2015 వరకు సుధీర్ఘంగా రెండు నెలల పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో భారత రాజ్యాంగ విలువల ప్రచారోద్యమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే ఈ నెల 25 న హసన్‌పర్తి మండలం ఎర్ర గట్టు గుట్ట కళ్యాణ మండపంలో 75 ఏండ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు నిర్వహణకు సన్నద్ధమైందన్నారు. ఈ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని, డిబిఎఫ్ ఉద్యమ కార్యకర్తలకు, దళిత,గిరిజన ప్రజా సంఘాల బాధ్యులకు, అంబేద్కర్ వాధులకు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సదస్సు డిబిఎఫ్



రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ అద్యక్షత వహిస్తారని ముఖ్య అథిదులుగా వరంగల్ యంపి కడియం కావ్య, ఆత్మీయ అథిదులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రత్యేక అథిదులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ బాస్కర్, ప్రధాన వ్యక్తులుగా డిబిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొరివి వినయకుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, ప్రొఫెసర్స్ మరియు డిబిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు చిలువేరు బిక్షపతి, రాజు, ప్రసంగి, నరేష్, వినోద, దయమణి, రాధ, మరియమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

**హనుమకొండ, జనవరి 21, ప్రజాజ్యోతి:** బాల్య వివాహల నిర్మూలనకు 'షేర్ ఎన్జీవో' ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు షేర్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి శిరీష తెలిపారు. వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలలో బాల్య వివాహలను సమూలంగా నిర్మూలించే దిశగా "షేర్ " ఎన్జీవో సంస్థ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించిందన్నారు. ఈ మేరకు జిల్లాలలో వివిధ శాఖల సమన్వయము తో కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో బాల్య వివాహలను అరికట్టడానికి ప్రత్యేక కార్యక్రమం లను చేపట్టానుందని ఆ సంస్థ ప్రతినిధి తోట శిరీష తెలిపారు. సమాజ ఆరోగ్య అవగాహనా గ్రామీణ వెలుగుదల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలను బాల్య వివాహారాహిత ముగా తీర్చి దిద్దేదుకు "నీతి అయోగ్, అసోసియేషన్ పర్ వాలంటరీ ఆక్షన్ " ఏ పి ఏ (భాగస్వామ్యం లో ) జిల్లాల స్థాయిలో సంబంధిత శాఖలతో కలసి కార్యాచరణ చేపట్టానుందని పేర్కొన్నారు. ఇందులో అభ్యుదయ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ, గ్రామీణభివృద్ధి, పంచాయతీ రాజ్ వంటి శాఖ లతో కలిసి పనిచేయనున్నట్లు



వెల్లడించారు. ప్రత్యేకముగా బాలల సురక్షిత గ్రామాలను ఏర్పాటు చేసి బాల్యవివాహాలు, పిల్లల అక్రమరావణ, శారీరక, మానసిక వేధిప్పుల నిర్మూలన పై ప్రత్యేకంగా దృష్టిసరించునున్నట్లు వివరించారు. ఏ భాగస్వామ్యం ద్వారా జిల్లాలలోని పిల్లల భద్రత అభివృద్ధి, బాల్యవివాహల నేర్ములానే ద్యేయం గా షేర్ సంస్థ కీలక చర్యలు చేపట్టానుందని వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల కో ఆర్డినేటర్ శిరీష తెలిపారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి



**– మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి**

**పర్వతగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి)**

మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి నైతిక విలువలు లోపించడమే కారణమని అన్నారు. విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లోనే చేర్పించడం వల్ల



చదువులో వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనే ప్రతిభా పాటవాలు అధికంగా ఉంటాయని, అన్ని రంగాల్లో వారు ముందుంటున్నారని అన్నారు. అపార్ పూర్తి చేయుటకు తల్లిదండ్రులు విద్యా సంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అపార్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల సందేహాలు తీర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కాట్రోజు రాజు, ప్రముఖులు కోల నారాయణ, తాశంశెట్టి రాజు, ఇద్దం అశోక్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పధకాల అమలుకు గ్రామసభలు



**ఆత్మకూరు, జనవరి 21, ప్రజాజ్యోతి:** నాలుగు పధకాల అమలులో భాగంగా లబ్ది దారుల ఎంపికకు సంబందించి గ్రామసభలు నిర్వహించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్, అక్కంపేట, కామారం, హౌస్ బుజుర్గ్ గ్రామపంచాయతీలలో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించనైనది. రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను గ్రామపంచాయతీలలో ప్రచురించడమైనది. అలాగే ఎక్కడైతే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, తప్పిపోయిన వారి యొక్క దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేందర్ మండల ప్రత్యేక అధికారి మహేందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపీఓ విమల, ఎంఈఓ విజయకుమార్, మరియు గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి..

**– మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి**



**పర్వతగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి నైతిక విలువలు లోపించడమే కారణమని అన్నారు. విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లోనే చేర్పించడం వల్ల చదువులో వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనే ప్రతిభా పాటవాలు అధికంగా ఉంటాయని, అన్ని రంగాల్లో వారు ముందుంటున్నారని అన్నారు. అపార్ పూర్తి చేయుటకు తల్లిదండ్రులు విద్యా సంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అపార్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల సందేహాలు తీర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కాట్రోజు రాజు, ప్రముఖులు కోల నారాయణ, తాశంశెట్టి రాజు, ఇద్దం అశోక్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి

**జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు**

**మంగపేట, జనవరి 21(ప్రజా జ్యోతి ):**మెరుగైన వైద్యం అందించండి అని ములుగు జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు అన్నారు. మంగపేట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు మంగళవారం సందర్శించారు. ముందుగా ప్రభుత్వ దావఖానా ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం వైద్య సిబ్బంది, ఆశాలతో పరిసరాల పరిశుభ్రత తీసుకోవాలిన జాగ్రతల గురించి వివరించారు.ఆరోగ్య కేంద్రాల్లో మందుల నిల్వ,స్టాఫ్ వివరాలు,ఇన్ పెషేంట్ అవుట్ పెషేంట్ వివరాలు అడిగితెలుసుకొన్నారు. ఐటిడిఏ డిప్యూటీ డిఎంఎన్ హెచ్ఓ డాక్టర్ క్రాంతి,టి బి ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చంద్రకాంత్,ఐ టి డి ఏ ప్రోగ్రామింగ్ మేనేజర్ మహేందర్,పల్లె ధవాఖాన వైద్యులు, ఏఎన్ యం లు ,ఆశా కార్యకర్తలు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తాం

**పరకాల మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్**







**పరకాల, జనవరి 21,ప్రజా జ్యోతి:** పరకాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మొదటి రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల వార్డులు 5,6,7,8,18,19,20 సభలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతున్న పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చూస్తామని ఇది నిరంతర ప్రక్రియని రేషన్ కార్డుల పేరు లేని వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల తాహసిల్దార్ వెంకటకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ వార్డ్ ఆఫీసర్స్ , ఏడు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ సభల్లో కానరాని జవాబుదారితనం

**అధికార పక్షానిదే హవా అధికారులు చదివిందే జాబితా**

**ప్రతి గ్రామ సభల్లో రసాభస**

**అధికార పార్టీ నాయకులు సిఫారసు చేసిన వారిపేర్లు మాత్రమే వచ్చాయని ఆరోపణలు**

**ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు ఇందిరమ్మ ఇండ్లలో ఎంపిక చేసిన వైనం**

**నర్సింహులపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక జాబితా తయారీలో అవకతవకలపై ప్రజలు అధికారలను ప్రశ్నించగా ఎలాంటి సమాధానం చెప్పకుండా మొఖం స్టార్ట్ చేయడం గమనార్హం అధికార పార్టీ నాయకుల ప్రభావం కనిపిస్తుందని ఆరోపణలు అధికారుల తీరు మేము చెప్పింది జాబితా మేము ఇచ్చింది లబ్ధి అనే విధంగా వ్యవహరించడం అందుకు నిదర్శనంగా మారింది. అధికారుల తీరుపై మండలంలోని ప్రతి గ్రామ సభల్లో ప్రభుత్వాధికారులను మండల ప్రజలు నిలదీశారు అర్హులైన వారికి రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయకుండా అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో వారి పేర్లు రావడం అలాగే భూస్వాముల పేర్లను సైతం రేషన్ కార్డ్ జాబితాలో ప్రకటించడం పై గ్రామ సభల్లో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా విషయంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యం గాని భూములను పరిశీలించకుండా మండల సర్వేయర్ చెప్పిన విధంగా యోగ్యమైన భూములను యోగ్యంగాని భూములుగా చూపించడంపై ప్రజలు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ప్రభుత్వ అధికారులు ఇకనైనా నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని మండల ప్రజలు సూచించారు ఈ కార్యక్రమంల్లో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ తహశీల్దార్ నాగరాజు ఎం.పీ.డీ.వో మాధవి ఎం.పీ.ఓ కిన్నెర యాకయ్య వ్యవసాయ శాఖ ఏవో వినయ్ కుమార్ ఏ.పీ.వో ప్రదీప్ ఏ ఈ ఓ లు బాబు శరత్ చంద్ర పంచాయతీ కార్యదర్శులు కే,వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్లు వివిధ గ్రామాల పౌరులు పాల్గొన్నారు.

## మహంకాళి వైన్స్ షాప్ లో మహా అన్యాయం

**– బెల్ట్ షాపులకు అధిక రెట్లకు మద్యం తరలింపు**

**– మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సమీపంలో ఉన్న మహంకాళి వైన్ షాపులో మహా అన్యాయం జరుగుతుందని మద్యం ప్రియులు లబోదిబోమంటూ మొత్తుకుంటున్నారు. అయినప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం వలన మహంకాళి వైన్ షాపు యజమాని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం.సాయంత్రం అయితే చాలు వైన్ షాపు సెపరేటు వాహనంలో అధిక రేట్లకు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో మద్యం షాపులకు అధిక రేట్లతో మద్యాన్ని సరఫరా చేస్తూ వైన్ షాప్ యజమానికి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు.అంతా జరుగుతున్నా అధికారులు మాత్రం కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు ఉంటున్నారు, మామూళ్ళు ఉంటే చాలు మత్తులో ఉంటారు ఎక్సైజ్ అధికారులని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలా ఏడాది గడిచినప్పటికీ ములుగు ఎక్సైజ్ సీఐ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వైన్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వలన వైన్ షాప్ యజమానులు ఇష్టంవచ్చిన రేట్లు అమ్ముతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులకు మద్యాన్ని తరలిస్తున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొంది.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాకైనా పద్ధతులు మారుతాయని అనుకున్నప్పటికీ అదే పద్ధతి కొనసాగుతుందని గ్రామంలో ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మహంకాళి వైన్ షాప్ పై ప్రత్యేక చొరవ చూపించి పరిశీలన చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.








## చర్లపల్లి లో అధికారిపై తిరగబడ్డ ప్రజలు

**పరకాల, జనవరి 21,ప్రజా జ్యోతి:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించగా ఆ గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లిస్ట్ స్పెషల్ అధికారి చేతన్ రెడ్డి చదవడంతో గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి తోపాటు గ్రామ ప్రజలు ఒక్కసారిగా అర్హులైన పేదలకు ఇల్లు రాలేదని నడికూడ మండల ఎంపీఓ ,చర్లపల్లి స్పెషల్ అధికారి చేతన్ రెడ్డి అవినీతి వల్లే ఇందిరమ్మ ఇల్లు రాలేదని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా మాకు ఈ అధికారి వద్దని తీర్మానించడం జరిగింది. తమ వినతిపత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి సంబంధించిన అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.

## యూత్ నాయకుడు దామెరుప్పుల వీరేష్ జన్మదిన వేడుకలు..!

**–సంగెం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు**



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండల యువజన కాంగ్రెస్ నాయకులు దామేరుప్పుల వీరేష్ జన్మదినం సందర్భంగా సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు (ఏపీఆర్),ఇండ్ల రవికుమార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండెటి రాజ్ కుమార్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్,గుండేటి రాజేష్,ఆగపాటి రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు అల్లెపు శ్యామ్,పుచ్చ రాజాలు,తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ప్రజాపాలన గ్రామసభలు

**వెంకటాపురం,జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే నాలుగు పథకాలు రైతుభరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంగళవారం 8 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించారు.రాచపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన సభలో తహసిల్దారు లక్ష్మీ రాజయ్య,ఆర్.ఐ మల్లయ్య, వ్యవసాయ, పంచాయతీరాజ్ అధికారులు..మరికాల,బెస్తగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన సభలో మండల అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్,వ్యవసాయ శాఖ నుండి ఏఈఓ ప్రియాంక పాల్గొన్నారు.ఆయా గ్రామసభలలో పంచాయతీ కార్యదర్శులు నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి గ్రామస్తులకు వినిపించారు.ఈ సందర్భంగా బెస్తగూడెం గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ మహేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్న వాళు అందరూ సంక్షేమ పథకాలు పొందుతారని అన్నారు.అర్హులై ఉండి పేర్లు రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరంతర ప్రక్రియగా ఎల్లప్పుడూ కొనసాగుతూ ఉంటాయని అన్నారు. ఎస్సై కొప్పుల.తిరుపతిరావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 21**

సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.మంగళవారం గణపురం మండలం కర్కపల్లిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పథకాల అమలులో భాగంగా 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. ఏటా నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇస్తున్నామని, ఇలా రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ఉండటానికి గూడు లేని నిరుపేదలకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.జాబితాలో పేర్లు రాని అర్హులైనవారు గ్రామ సభల్లో కానీ ఎంపీడీవో కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇవ్వాలని అట్టి దరఖాస్తులను విచారణ నిర్వహించి వారికి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తున్నదని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ధరణి ద్వారా జరిగిన తప్పులను సరి చేసేందుకు భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు తీసుకొచ్చిందని తద్వారా క్షేత్రస్థాయి విచారణలో గుర్తించిన అన్ని వ్యవసాయ భూములకు రైతు భరోసా



చెల్లిస్తామని తెలిపారు. ఈ నూతన చట్టం ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూములకు సంవత్సరానికి 12 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం పనులను ప్రామాణికంగా తీసుకొని సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.గ్రామసభల్లో ప్రజలు తమ అభ్యంతరాలు తెలియజేయాలని ఆయన సూచించారు. పేద వర్గాలు చాలామంది ఉన్నారని రానున్న నాలుగు సంవత్సరాలు కాలంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అదే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసి దేశంలో ఏ ప్రభుత్వం చేసినటువంటి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజలకు జవాబు దారితనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 55 వేల ఉద్యోగాలు నియమాకం చేశామని ఆయన తెలిపారు.ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు త్వరలోనే పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని తద్వారా బ్యాంకు నుండి రుణాలు, రైతు భరోసా వంటి పథకాలు ద్వారా ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియనని ప్రజల ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు చిన్నయ్య కుమారస్వామి తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు భాస్కర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారు లు తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం,సిఐటియు అధ్వర్యంలో ఘనంగా లెనిన్ వర్ధంతి

**గార్ల, జనవరి 21(ప్రజా జ్యోతి)**

గార్ల:దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలని, ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో లెనిన్ ఆశయసాధనకొరకు ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. ప్రథమ సోషలిస్టు రాజ్య స్థాపకులు వి.ఐ. లెనిన్ 100వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక మంగపతిరావు భవనంలో సిపిఎం, సిఐటియు ల అధ్వర్యంలో లెనిన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**– కాంగ్రెస్ నేత ముదిరెడ్డి లక్ష్మారెడ్డి**

**మరిపెడ,జనవరి21(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలన పేదల అభ్యున్నతి లక్ష్యం గా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు.నియోజవర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని



13వ వార్డులో జరిగిన ప్రజా పాలన దరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పదేళ్లుగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేని దయనీయమైన పాలన అందించిందని తెలిపారు.దీంతో సంక్షేమ పథకాలకు ప్రజలు దురం అయ్యారని తెలిపారు.గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,ఇంటి స్థలాలు అందజేయనుంది అని తెలిపారు. కార్యక్రమంలో వెర్మారెడ్డి వెంకట రెడ్డి, యదలపురం వేంకటేశ్వర చారి, అధికారులు పాల్గొన్నారు.

# రహదారి పనులపై మంత్రి సీతక్క దృష్టి సారించాలి

**– కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**– సిపిఐ(ఎం)ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**

**వెంకటాపురం,జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రూ.44 కోట్లతో వాజేడు మండలం జగన్నాధపురం వై జంక్షన్ నుండి వెంకటాపురం మండలం ఎదిర వరకు చేపట్టిన రోడ్డు పనుల మరమ్మత్తుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,ఆర్ అండ్ బి అధికారుల బాధ్యతరాహిత్యం గిరిజనులకు శాపంగా మారిందని సిపిఐ(ఎం)ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఎద్దేవా చేశారు.మంగళవారం ఆలుబాక గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.వెంకటాపురం-భద్రాచలం రాష్ట్రీయ రహదారి మరమ్మత్తులు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్న ఆ పనులు నత్తనడకన కొన సాగుతున్నాయని విమర్శించారు.రోడ్డుపై తారు తొలగించిన కాంట్రాక్టర్ రోడ్డు వేయకపోవడంతో ఇసుక లారీలవల్ల రోడ్డుపై విపరీతమైన దుమ్ములేస్తుందన్నారు.ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకంగా మారిందన్నారు.రోడ్డు మరమ్మత్తులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్,మంత్రి సీతక్క దృష్టికి సైతం తీసుకువెళ్లిన ఫలితం లేదన్నారు.ఈ రోడ్డుపై 20 కిలోమీటర్లు ప్రయాణించాలంటే గంటల సమయం పడుతుందని,గుంతల రోడ్డుపై వాహనాలు రాకపోకలు ఇబ్బందిగా మారాయని అన్నారు.రోడ్డు సక్రమంగా లేదని భద్రాచలం నుంచి వెంకటాపురం బస్సులను సైతం నడపడానికి టిజేఎస్ఆర్టిసి అధికారులు ఇష్టపడడం లేదన్నారు.గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఏదైనా అత్యవసర వైద్యం అవసరమైతే ఈ రోడ్డుపై ఎలా ప్రయాణించాలని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన గ్రామాల్లో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులపై మంత్రి సీతక్క చొరవ చూపాలన్నారు.రోడ్డు పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి వేరే కాంట్రాక్టర్ కు పనులు అప్పజెప్పాలని కోరారు.భద్రాచలం-వెంకటాపురం రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ అలసత్వానికి నిరసనగా ఈనెల 24న మండలంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కట్ల నరసింహచారి, పరిశిక రాంబాబు,ఇరుప శీను,రౌతు నరసింహారావు,వీర వేణి,సోలం రంగయ్య,తోట నాగేశ్వరరావు,గొంది రమణయ్య,మడకం శివాజీ,పండా శీను,సుహాసిని,తిరుపతమ్మ,పోషాలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలో పాల్గొన్న పోలీస్ కమిషనర్

**వరంగల్ సిటీ, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభలను ఏర్పాటు చేయడమైనది. అందులో భాగంగా మంగళవారం నగరంలో పలు డివిజన్ల పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ సభలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ 22వ డివిజన్ బ్యాంక్ కాలనీలోని ఇన్నర్ వీల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. అనంతరం కార్యక్రమా నిర్వాహణకై సిబ్బందికి సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులతో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపిక లో గ్రామ సభ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే కోరం కనకయ్య





**గార్ల, జనవరి 21(ప్రజా జ్యోతి)**
గార్ల మండలం పోచారం లో నిర్వహించిన గ్రామసభకి ఇల్లందు నియోజక వర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరు అయ్యారు. కార్యక్రమం లో మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారి,ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎవరికీ  ఎలాంటి అపోహలు అవసరం లేదు .లబ్ధిదారుల విషయం లో గ్రామ సభ తీసుకున్న నిర్ణయమే ఫైనల్  ఏ పథకం లో అయ్యిన పారదర్శకం పనిచేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. లిస్టు లో పేరు లేనంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదు పథకాల ప్రక్రియ అనేది నిరంతరం ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రేషన్ కార్డు గురించి లిస్టు లో పేరు రాని వారు గ్రామసభ లో అప్లికేషన్ సమర్పించాలి అని అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెల్ట్,టై లు పంచారు. దాని తో పాటు పోచారం లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ,ఎంపిడిఓ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనీయకుల రామారావు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 18 మంది క్రీడాకారులు ఎంపిక..!



**వరంగల్,(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ సిటీ లో సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది.ఈ  సెలక్షన్స్ కి వరంగల్ జిల్లాలోని వివిధ జోన్స్ నుంచి దాదాపు 70 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.వీరిలో నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18మంది క్రీడాకారులను సెలెక్ట్ చేశారు.వీరికి క్యాంపు నిర్వహించి త్వరలో ఆదిలాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ టోర్నమెంట్ కీ పంపించడం జరుగుతుందని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి,చైర్మన్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు నారాయణ,ట్రెజరర్ ముఖర్జీ,జాంట్ సెక్రటరీ మల్లికార్జున్,ఆర్గనైసింగ్ సెక్రటరీ నాగేల్లి రవీందర్,రిఫరీబోర్డు చైర్మన్ హసన్,నల్లబెల్లి మండల అధ్యక్షులు సాంబయ్య,సంగెం జోన్ అధ్యక్షులు ఏలీయా,రాయపర్తి మండల్ జనరల్ సెక్రటరీ సందీప్ కుమార్,పర్వతగిరి జనరల్ సెక్రటరీ నిరంజన్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరికొండ

**టేకుమట్ల జనవరి 21 ప్రజాజ్యోతి న్యూస్**



మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బీఎస్పీ ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం, బిల్లకంటి రమణమ్మలు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం మృతుల కుటుంబాల ఇంటికి వెళ్ళి మృతుల చిత్ర పటాలకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గట్టు రవి తల్లి నర్సమ్మ కాలుకి ఆపరేషన్ అయి బాదపడుంటే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమం కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ సినియర్ నాయకులు కొలిపాక రాజయ్య,నెరేళ్ళ శ్రీనివాస్ గౌడ్,పొన్నం చంద్రయ్య గౌడ్,లింగంపల్లి ప్రభాకర్రావు,తోట సాగర్,దొడ్ల కోటి, నేరేళ్ళ చరణ్ గౌడ్, అనవేన రమేష్, సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా సఖి కేంద్రం

**రాయపర్తి, జనవరి 21 ప్రజా జ్యోతి.**
సఖి కేంద్ర  మహిళలకు అండగా ఉంటుందని జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు.



మంగళవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనిలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేసే  మహిళలపై అఘాయిత్యాలు జరిగినపుడు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని సూచించారు.సమాజంలో బాల్య వివాహాల నిర్ములనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ పావని, సీ .ఏ యాకయ్య, స్రవంతి,మంగమ్మ,సారమ్మ,మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### – కాంగ్రెస్ నేత ముదిరెడ్డి లక్ష్మారెడ్డి

**మరిపెడ,జనవరి21(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలన పేదల అభ్యున్నతి లక్ష్యం గా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు.నియోజవర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో జరిగిన ప్రజా పాలన దరఖాస్తు ల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పదేళ్లుగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేని దయనీయమైన పాలన అందించిందని తెలిపారు. దీంతో సంక్షేమ పథకాలకు ప్రజలు దురం అయ్యారని తెలిపారు.గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,ఇంటి స్థలాలు అందజేయ ఎనుంది అని తెలిపారు.  వెర్మారెడ్డి వెంకట రెడ్డి, యదలపురం వేంకటేశ్వర చారి, అధికారులు పాల్గొన్నారు.





# ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువగర్జన

### కరపత్రాలు విడుదల చేసిన జేఏసీ నాయకులు

**వెంకటాపురం,జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలంలోని మరికాల గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణలో మంగళవారం మాదిగ జేఏసీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల.మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ఫిబ్రవరి 2న జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఫిబ్రవరి 2న జరిగే మాదిగ విద్యార్థి యువగర్జనను విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు12% రిజర్వేషన్ కోసం డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి.రవి నాయకత్వంలో ఉద్యమిస్తున్నామని తెలిపారు.అనంతరం మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడిగా మరికాల గ్రామానికి చెందిన యాసం.సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందించారు.భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడిగా తోకల అంజని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి  జిల్లా కార్యదర్శి మండల ఇంచార్జ్ యాసం శ్రీను,యాసం బతకయ్య,శ్రీరామ్మూర్తి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ రాంపతి

### – రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ(సివిల్ సప్లైస్)జిల్లా మేనేజర్ రాంపతి మానవత్వం చాటుకున్నారు. ఆదిలాబాద్ కు చెందిన ఇరిగేషన్ డిఈఈ శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం భద్రాచలంలో దైవదర్శనం చేసుకొని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం బయలుదేరారు.ఈక్రమంలో తాడ్వాయి - పస్ర మధ్యలో రహదారిపై ఉన్న కోతులను తప్పించబోయి వారి వాహనం చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో డిఈఈ శ్రీనివాస్ తో సహా కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి.ఈ క్రమంలో ఏటూరునాగారం నుండి ములుగు వెళ్తున్న పౌరసరఫరాల శాఖ ములుగు జిల్లా మేనేజర్ రాంపతి ఈసంఘటన స్థలం వద్ద ఆగి క్షతగాత్రులను తన వాహనంలో తీసుకొని ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.అదేవిదంగా అంబులెన్సుకు సమాచారం అందించి మరికొంతమందిని అంబులెన్సులో ఆసుపత్రికి చేర్చారు.మానవత్వం చాటుకున్న డిఎం రాంపతిని పలువురు అభినందించారు.

## వర్ధ్ బాలవికాస ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన

**వరంగల్ సిటీ, జనవరి 21 (ప్రజాజ్యోతి):**
వర్ధ్ మరియు బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని మామునూరు దగ్గర గల కో ఫంక్షన్ హాల్లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ  కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రాజగోపాల్ ఆకారపు అక్కడకు వచ్చిన సుమారు 2000 మంది మహిళలకు సిపిఆర్ కార్డియో పల్మనరీ రిసోర్సిటేషన్ పైన అవగాహన కల్పించారు. సడన్ కార్డియాక్ అరెస్టు వలన పడిపోయిన వ్యక్తికి ఆపత్కాల సమయంలో సిపిఆర్ ఎవరికి చేయాలి? ఎలా చేయాలి అనే సూచనలు తెలియజేయడం జరిగింది. అనంతరం డాక్టర్ రాజగోపాల్ ని సన్మానించి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధ్, బాలవికాస సంస్థ ప్రతినిధులు లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి

**స్పెషల్ ఆఫీసర్ సుధారాణి.**

**రాయపర్తి, జనవరి 21, ప్రజా జ్యోతి.**

మండలంలోని ఊకళ్ళు గ్రామ పంచాయితీ నందు మంగళవారం ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించనైనది. ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారి సుధారాణి ప్రభుత్వ అదేశముల మేరకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి జాబితాలను చదివి వినిపించడం జరిగింది . నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం 625 దరఖాస్తులను చేయడం జరిగిందని, ఇందులో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు నింపి ఇవ్వగలరని కోరారు, రేషన్ కార్డులో నిమిత్తం 125 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సుధారాణి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు లబ్ది చేకూరేల ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పథకం చేరేలా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ఎవరైనా ఇంకా అర్హత జాబితాలో మీ పేరు లేకుంటే



దరఖాస్తు చేసుకోవాలని ఒకవేళ చేసుకో లేకుంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలోగాని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి జి సుధారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి భూక్యా మహేందర్, పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది మరియు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను కలిసిన టీబిసిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్

**వరంగల్,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఏమెల్సీ తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ యువ నాయకుడు తోట పవన్ నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమంలో టీబిసిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ మర్యాదపూర్వకంగా కలిసి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు.అనంతరం పలు బీసీ సమస్యలపై మల్లన్నకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ తదితరులు ఉన్నారు.



## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం,ప్రజా జ్యోతి జనవరి 21** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తామని రూ.50 లక్షల నిధులు కేటాయించి అన్ని హంగులతో నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం స్వర్ణ భారతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ఉన్నారని అందులో భాగంగా సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారని వాటి నిర్మాణంలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని మహిళా సమాఖ్య భవనాన్ని రూ.50 లక్షల నిధులు కేటాయించి ఐదు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ గోవిందరావు, భూపాలపల్లి



వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,ఎండి చోటే మియా, దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్,ముత్యాల రాజయ్య, వడ్లకొండ నారాయణ,మోట పోతుల శివ శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, స్వర్ణ భారతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆడప విజయ,ఉపాధ్యక్షురాలు మామిడి సారలక్ష్మి, కార్యదర్శి బండ్ల కళావతి సహాయ కార్యదర్శిరేణుక, సీసీ లు ఇమామ్, ఇంకేషావలి బాబా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆరాధనతోనే అందరికీ సౌభాగ్యం

## హనుమాన్ ఉపాసకులు రాములు స్వామీజీ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 21**

హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగుతాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దునూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు ప్రపంచ శాంతి కోసం తాము తెలం గాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. గత 2006లో దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ 108 హనుమాన్ దేవాలయాల్లో విగ్రహాలకు, చంద నంతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపి నట్లు ఆయన తెలిపారు. అ లాగే గత ఏడాది జూన్ 12 నుండి జూలై వరకు మౌన దీక్ష చేపట్టినట్లు తాను ఖమ్మం, కరీంనగర్, వరం గ ల్ జిల్లాల్లోని హను మాన్ దేవాలయాల్లో ఆరాధనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం భగవత్ ఆరాధన చేసి శాంతి మార్గంలో పయనించాలని ఆయన సూచించారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళు న్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియామకం

**కొత్తగూడ :** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అభివృద్ధి ప్రధాత ధనసరి సీతక్క పంచాయతీరాజ్ గ్రామీణఅభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గారు మరియు కొత్తగూడ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైనసిరిగిరి సురేష్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నిక ను అమోదించిన మన మంత్రి వర్యులు ధనసరి సీతక్క గారికి మరియు మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. పీసీసీ జనరల్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి..డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్.డీసీసీ ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్రావు.మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్ గార్లకు కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. ములుగు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని శ్రీహరి గార్లకు కృతజ్ఞతలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరు ధన్యవాధములు.. తెలిపారు..



## అవసరతలకు ఆదుకోవడమే ట్రస్టు ధ్యేయం

**- చిరు సహాయం.. కొండంత ధైర్యం**

**- చేయి చేయి కలుపుదాం కదలిరండి - యువతకు పిలుపు**

**- సేవా దృక్పథుడు గంగాధర్**

**డోర్నకల్ జనవరి 21 (ప్రజాజ్యోతి):** సేవా సంకల్పి తండ్రి తాళ్లూరి బాబు అడుగుజాడల్లో ముందుకు కొనసాగుతున్న తాళ్లూరి గంగాధర్ సర్వ సంపదలో లేని ఆనందం సేవలో ఉందని గ్రహించి పల్లెల్లో పేద,నిరుపేద వర్గాల ప్రజలకు నిచ్చనై నిలుస్తున్నాడు.తండ్రి ఆశయాలను ఆచరణలో పెట్టుటకు ఉన్నత ఉద్యోగం తృణప్రాయంగా తృణీకరించి ప్రజాసేవకు తృష్ణుబూనేడు.గత రెండు వసంతాలుగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు.ఆర్థిక,నిత్యవసరలు, గూడులేని నిరుపేదలకు నీడనిచ్చిన కార్యక్రమాలు ఎన్నో జరిపారు.మంగళవారం డోర్నకల్ పట్టణంలో మైనార్టీ కళాశాలలో సమస్య ఉందని తెలుసుకుని దానిని పరిష్కార మార్గం చూపుటకు తాళ్లూరి బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లూరి గంగాధర చేతుల మీదుగా బెంచీలను అందజేశారు.ఈ సందర్భంగా తాళ్లూరి గంగాధర్ మాట్లాడుతూ.. మైనార్టీ కళాశాలలో విద్యార్థులు,తల్లిదండ్రులు కూర్చునుటకు బల్లాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం దిశ రిపోర్టర్ రామకృష్ణ(ఆర్కే) తాళ్లూరి గంగాధర్ దృష్టి తీసుకెళ్లడంతో, తాళ్లూరి బాబు ట్రస్టు ద్వారా మైనార్టీ కళాశాలకు సిమెంటు బల్లాలు అందజేశారు. తదనంతరం ఖాదర్ బాబా మాట్లాడుతూ.. మైనార్టీ కాలేజీకి సిమెంటు బెంచీలు గంగాధర్ తండ్రి తాళ్లూరి బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ : అడ్గగానే మంచి దృక్పథంతో స్పందించిన తాళ్లూరు గంగాధర్ ను మైనారిటీ ప్రిన్సిపాల్ స్వప్న నిత్య సేవా తత్పరులు అంటూ అభినందించారు. పిల్లల భోజనశాల కిటికీల ద్వారంగుండా కోతుల బెడద ఉన్నదని దానిని పరిష్కార మార్గం చూపే విధంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ కళాశాలలో అడ్మిషన్లు కావాలనుకునేవారు. కాలేజీకి వచ్చి ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని కళాశాల యజమాన్యం కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ అధ్యక్షుడు అశ్వత్, యూత్ అధ్యక్షుడు బత్తుల రాజు, మండల ఉపాధ్యక్షుడు సపావత్ శ్రీధర్,రిపోర్టర్లు రామకృష్ణ, యాకయ్య,యువరాజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

